ChimataMusic.com

# నిను చూడక నేనుండలేను..

**చిత్రం: నీరాజనం (1989)**

**పాడినవారు: S P బాలు, S జానకి**

**గీతరచయిత: C నారాయణరెడ్డి**

**సంగీతం: O P నయ్యర్**

---

**పల్లవి:**

ఆ..ఆ హా హ..

ఆ..ఆ హా హ..

ఓహో..ఓహో..ఓహో..

నిను చూడక నేనుండలేను..

నిను చూడక నేనుండలేను..

ఈ జన్మలో..మరి ఆ జన్మలో..

ఈ జన్మలో..మరి ఆ జన్మలో..

ఇక ఏ జన్మకైనా..ఇలాగే...

నిను చూడక నేనుండలేను..

నిను చూడక నేనుండలేను..

## చరణం 1:

ఓహోహో.. ఆహాహా.. అహాహా.. ఓహోహో..

అహాహా.. ఓహోహో.. ఓహోహో.. ఆహాహా..

ఏ హరివిల్లు విరబూసినా.. నీ దరహాసమనుకుంటినీ..

ఏ చిరుగాలి కదలాడినా.. నీ చరణాల శృతి వింటినీ..

నీ ప్రతి రాతలో ఎన్ని శశిరేఖలో..

నీ ప్రతి రాతలో ఎన్ని శశిరేఖలో..

నిను చూడక నేనుండలేను..

నిను చూడక నేనుండలేను..

ఈ జన్మలో.. మరి ఆ జన్మలో..

ఈ జన్మలో.. మరి ఆ జన్మలో..

ఇక ఏ జన్మకైనా.. ఇలాగే...

నిను చూడక నేనుండలేను..

నిను చూడక నేనుండలేను..

## చరణం 2:

ఓహోహో.. ఆహాహా.. అహాహా.. ఓహోహో..

ఓహోహో.. ఆహాహా.. అహాహా.. ఓహోహో..

నీ జతగూడి నడయాడగా.. జగమూగింది సెలయేరుగా..

ఒక క్షణమైన నిను వీడినా.. మది తొణికింది కన్నీరుగా..

మన ప్రతిసంగమం.. ఎంత హృదయంగమం..

మన ప్రతిసంగమం.. ఎంత హృదయంగమం..

నిను చూడక నేనుండలేను..

నిను చూడక నేనుండలేను..

ఈ జన్మలో.. మరి ఆ జన్మలో..

ఈ జన్మలో.. మరి ఆ జన్మలో..

ఇక ఏ జన్మకైనా.. ఇలాగే..

నిను చూడక నేనుండలేను..

నిను చూడక నేనుండలేను..

నిను చూడక నేనుండలేను..

నిను చూడక నేనుండలేను..